క్లుప్తంగా

పీహెచ్‌సీ వైద్యుడిగా పరమేశ్వర్



యాడికి: యాడికి పీహెచ్‌సీ వైద్యుడిగా పరమేశ్వర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ వైద్యుడిగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసులు రెడ్డి గత నెలలో కర్నూలుకు బదిలీ కావటంతో ఇటీవల పరమేశ్వర్‌ను జిల్లా ఉన్నతాధికారులు ఇక్కడికి నియమించారు. ఈ సందర్భంగా నూతన వైద్యుడు పరమేశ్వర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందిస్తానన్నారు.

ప్రజా గాయకుడు నిసార్‌కు ఘన నివాళి



నిసార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: స్థానిక బీటీ పక్కీరప్ప కాలనీలో శనివారం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు నిసార్ మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, పుల్లయ్యల అధ్యక్షతన నిసార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కుళ్లాయప్ప, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



గాయపడిన చంద్రశేఖర్

యాడికి: రాయలచెరువులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఏఎస్‌ఐ రామాంజనేయులు తెలిపిన వివరాలు.. మండల కేంద్రానికి చెందిన రంగన్న కుమారుడు చంద్రశేఖర్ తన బైక్‌పై గుత్తి నుంచి యాడికికి బయలుదేరాడు. రాయలచెరువులోని గుత్తి రహదారిపై మలుపు వద్ద బైక్, తాడిపత్రి నుంచి వస్తున్న స్కార్పియో వాహనం ఢీకొన్నాయి. ఘటనలో చంద్రశేఖర్ కాళ్లు, తలకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఏఎస్‌ఐ ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రుడిని 108 ద్వారా గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు.

గుండె వైద్యశిబిరం



శిబిరాన్ని పరిశీలిస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్‌బాషా

బుక్కరాయసముద్రం: జన చైతన్యనగర్‌లో వైఎస్సార్ జయంతి సందర్భంగా జగన్ ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు కట్టుబడి తానీషా ఆధ్వర్యంలో శనివారం ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్ బాషా, మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 200 మందికి వైద్య పరీక్ష చేశారు. సమస్యలు ఉన్నవారికి మందులను అందించారు. కార్యక్రమంలో కార్డియాలజిస్ట్ అమర్, నిజాం షేక్, దావూద్, వన్నూర్ స్వామి, రమేష్, బాబాపక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

గుత్తి: పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ కార్యకర్త నారాయణ(56) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ తదితరులు నారాయణ మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రజలకు అసౌకర్యం కల్గిస్తే చర్యలు



మార్కెట్‌ను తనిఖీ చేస్తున్న కమిషనర్ రవి

తాడిపత్రి అర్బన్: దినసరి కూరగాయల మార్కెట్‌లో ప్రజలకు అసౌకర్యాన్ని కల్గిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ జి.రవి హెచ్చరించారు. శనివారం ఆయన పట్టణంలోని దినసరి కూరగాయల మార్కెట్, హోటళ్లను ఆకస్మిక తనిఖీ చేశారు. కూరగాయల మార్కెట్లో ప్రజలు నడవడానికి వీలు లేకుండా వ్యాపారులు కూరగాయల బుట్టలు, బాక్స్‌లను అడ్డుపెట్టారు. స్పందించిన కమిషనర్ ఎవరైనా ప్రజలు నడవడానికి ఇబ్బంది కల్గిస్తే కూరగాయల దుకాణాల లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు. నాణ్యమైన పదార్థాలనే అందించడంతో పాటు శుచి, శుభ్రత పాటించాలన్నారు. ప్లాస్టిక్ కవర్ కనపడితే జరిమానా విధిస్తానని హెచ్చరించారు.

ప్రజాబాంధవుడు వైఎస్సార్



గుంతకల్లుటౌన్: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, చైర్‌పర్సన్ భవాని



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



గుంతకల్లుటౌన్: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: ప్రజల మనస్సు గెలిచిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రజా బాంధవుడని ఎమ్మెల్యే వై.వెంకటరామి తెలిపారు. శనివారం వైఎస్సార్ 74వ జయంతిని సందర్భంగా హనుమాన్‌సర్కిల్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే వైవీఆర్, చైర్‌పర్సన్ భవాని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతే రాజు అని నమ్మిన డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి వ్యవసాయాన్ని పండుగ చేసి చూపారన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనే ధ్యేయంగా ఆయన తనయుడు జగనన్న జనరంజక పాలన సాగిస్తున్నారన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌యాదవ్, వార్డు ఇన్‌చార్జ్‌లు సుంకప్ప, మార్కెట్ వెంకటేష్, సచివాలయాల కన్వీనర్ గోవింద్‌నాయక్, మాజీ సర్పంచ్ తిక్కస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం

మెయిన్‌రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు సుంకప్ప, కౌన్సిలర్లు నాగరత్న, చాముండేశ్వరి, చెన్నమ్మ, కుమారి, మెహరున్నీసా, ప్రభాకర్, సుధాకర్, సుమోబాషా, భాస్కర్, సీనియర్ నాయకులు మల్లికార్జునశాస్త్రి, నూర్‌నిజామి, యువజన విభాగం అధ్యక్షుడు మాచర్ల శివ, సచివాలయాల పట్టణ కన్వీనర్ ఖలీల్, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పిలుపునిచ్చారు. వైఎస్సార్ 74వ జయంతిని పురస్కరించుకుని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ నిరంతరం పేదల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచించే వారని, ఇందులో భాగాంగా అనేక పథకాలు అమలు చేశారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ బాటలో పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు.

గుత్తి: వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపీపీ విశాలాక్షి, సచివాలయ పట్టణ, మండల కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ సర్కిల్ వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు కేవీ రమణ, ఫరూక్, వరదరాజులు, వాల్మీకి శివ, సీనియర్ నాయకులు వెల్డింగ్ రవూఫ్, ఖలీల్, కెఎం రంగనాయకులు, మర్తాడు దాదా పీర్, బేడల వెంకటరాముడు, సుధాకర్, హనుమంతు, జీపు రమణ, హమాలి రామాంజి, అరటి పండ్ల చంద్ర, దస్తగిరి, హరి, మల్లికార్జున, ఆసేని, అంగడి వలి, వహాబ్, ఎస్ఎస్ నాయక్, నూర్, దేవా, అబ్దుల్ పాల్గొన్నారు.

గుత్తి రూరల్: కరిడికొండ, బేతాపల్లి గ్రామాల్లో వైఎస్సార్ 74వ జయంతిని శనివారం ఘనంగా జరుపుకున్నారు. కరిడికొండ సచివాలయంలో రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌బీకే వీఏఏ అజయ్, నాయకులు మునగాల శివశంకర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు కాశీంవలి పాల్గొన్నారు.

పామిడి: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి రైతు బాంధవుడని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, ఓసీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మెత లక్ష్మిబసవరెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు అన్నారు. శనివారం వైఎస్సార్ 74వ జయంతిని పురష్కరించుకుని స్థానిక వైఎస్ విగ్రహం వద్ద, పాళ్యంలోని వైఎస్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. నాయకులు, బీ రుక్మాన్, బీ ఆసిఫ్, జోజోడే కుమార్, అబ్దుల్ రజాక్, మహబూబ్ బాషా, పార్వతీశ్వర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: వైఎస్సార్ 74వ జయంతిని పురస్కరించుకుని శనివారం శింగనమలలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి, సీహెచ్‌సీలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, సర్పంచ్ వెంకట్రాముడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శివశంకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ నరసయ్య, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్వీ నారాయణ, వైఎస్సార్‌సీపీ యూత్ మండలాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు చెన్నకేశవులు, నవీన్‌కుమార్, రవికుమార్ నాయక్ పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: శనివారం స్థానిక సొసైటీ కార్యాలయ ఆవరణంలో జెడ్పీటీసీ భాస్కర్, ఎంపీపీ సునీత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సీనియర్ నాయకులు ఆలూరి రమణారెడ్డి, సొసైటీ అధ్యక్షులు వెంకటరెడ్డి, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, వైస్ ఎంపీపీ రామగోపాల్, మండల కన్వీనర్ నరేష్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ముసలన్న, నాయకులు పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, బుల్లే నారాయణస్వామి, కొండమ్మ, శ్రీనివాసరెడ్డి, సాకే లక్ష్మీనారాయణ, పూల రంగ, సాయి, సాకే లక్ష్మీనారాయణ, పురుషోత్తం, బయపరెడ్డి, చంద్రమోహన్, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: పుట్లూరు, కడవకల్లు, చెర్లోపల్లి, మడ్డిపల్లి, తక్కళ్లపల్లి తదితర గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పుట్లూరు ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యల్లనూరు: స్థానిక బస్టాండు ఆవరణలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద 74వ జయంతి వేడుకలను జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: గార్లదిన్నెతో పాటు కల్లూరు, మర్తాడు, తిమ్మంపేట, తలగాచిపల్లిలో శనివారం వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరేంద్ర, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, సర్పంచు సుబ్బమ్మ, ఎంపీపీ వెంకటనారాయణ, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, సొసైటీ డైరెక్టర్లు వెంకటశివారెడ్డి, ఈశ్వరయ్య, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: ఏ.తిమ్మాపురం, రావులుడికి, పెద్దవడుగూరులో శనివారం వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చితంబరరెడ్డి, మాజీ ఎంపీపీ గూడూరు పెద్ద ఓబుళరెడ్డి, తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, యువజన విభాగం మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, నాయకులు శేషారెడ్డి, వెంకటస్వామిగౌడ్, రామచంద్రారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ హరినాథరెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ వేణుగోపాల్, రాజశేఖర్ బ్రహ్మానందరెడ్డి, హరికృష్ణారెడ్డి, దిమ్మగుడి ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, చింతలచెరువు మాజీ సర్పంచు మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రం, రాయలచెరువు, నగరూరు, వేములపాడు, కోనుప్పలపాడు, చందన, తూట్రాళ్లపల్లెలో శనివారం వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానిక పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, సీనియర్ నేత బాలా రమేష్ బాబు, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు నాగరాజు, వెంకటనాయుడు, రామ్మోహన్, బాల గంగయ్య, కోట చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నార్పల: ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ నేత, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం వైఎస్సార్ 74వ జయంతి సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ నాగేశ్వరావు,సర్పంచు మన్నీల సుప్రియ, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, రామాంజినేయులు, శివయ్య, గోపాల్, మోహన్, నాగరాజు, ప్రభుదాసు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం వరదాయపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నేతలు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. వైస్ ఎంపీపీ రామిరెడ్డి, సర్పంచ్ వెంకట్రాముడు, నాయకులు రావి వెంకటనారాయణ, హుస్సేన్‌పీరా, తిరుపతయ్య, కుళ్లాయప్ప, ముచ్చుకోట జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ అడుగుజాడల్లో నడుద్దాం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగుజాడల్లో నడుద్దామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైఎస్సార్‌చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ సర్కిల్‌కు చేరుకుని అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. త తర్వాత పెన్నానది తీరంలో నిర్మించిన వైఎస్సార్ గ్రామీణ పార్క్‌ను ప్రారంభించారు. తదుపరి పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు. రైతు గుండెల్లో వైఎస్సార్ చిరస్మరణీయ స్థానం సంపాదించుకున్నారని గుర్తు చేశారు. వైఎస్సార్ ఆశయ సాధనకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి, సీనియర్ నేతలు గోసు రామచంద్రారెడ్డి, గోసు రామేశ్వర్‌రెడ్డి, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచం రామ్మోహన్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, నాయకులు నరసింహారెడ్డి, బాబా, రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెద్దపప్పూరులో వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం



నార్పల: కార్యకర్తకు కేకు తినిపిస్తున్న నార్పల సత్యనారాయణరెడ్డి



పామిడి: వైఎస్సార్ విగ్రహం వద్ద నాయకుల నివాళి



గుత్తి: వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



శింగనమల : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బీకేఎస్‌లో కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు జరుపుకుంటున్న వైఎస్సార్ సీపీ నేతలు



పుట్లూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



గార్లదిన్నె: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెద్దవడుగూరులో నాయకుల సంబరాలు



యాడికిలో బొంబాయి రమేష్‌నాయుడుకు కేక్ తినిపిస్తున్న సీనియర్‌నేత బాలా రమేష్‌బాబు



యల్లనూరు: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి

గుంతకల్లు అభివృద్ధికి నిధులివ్వండి

- సీఎం వైఎస్.జగన్‌ను కోరిన ఎమ్మెల్యే వైవీఆర్



సీఎం జగన్‌కు విన్నవిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: నియోజకవర్గంలోని గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కోరారు. శనివారం కళ్యాణదుర్గంకు విచ్చేసిన సీఎం జగన్‌ను ఎమ్మెల్యే వైవీఆర్‌తో పాటు గుంతకల్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, మాజీ చైర్మన్ ఎన్.రామలింగప్ప ,గుత్తి జెడ్పీటీసీ ప్రవీణ్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హంద్రీనీవా కెనాల్ రాగులపాడు నుంచి పిల్లకాల్వల ద్వారా నియోజకవర్గంలోని 12 చెరువులకు నీరందించడానికి గానూ భూనిర్వాసితులకు రూ.22 కోట్లు పరిహారం విడుదల చేయాలని సీఎంను కోరారు. గుంతకల్లులో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలన్నారు. పామిడిలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.20 కోట్లు మంజూరు చేయాలని సీఎంకు విన్నవించారు. గుత్తిలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.170 కోట్లతో చేపడుతున్న వాటర్‌గ్రిడ్ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని కోరారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య



రామ్(ఫైల్)

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని పుట్లూరు రైల్వే ట్రాక్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఓ యువకుడు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగు చూసింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు..జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన అంతు రామ్(20) 20 రోజుల కిందట కూలీ పని చేసుకునేందుకు ఇక్కడి వచ్చాడు. శుక్రవారం అర్ధరాత్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఘనంగా ఏడు శనివారాల వ్రతం



వ్రతంలో పాల్గొన్న మహిళలు

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని చింతల వెంకటరమణస్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళీబట్టార్ నేతృత్వంలో మహిళలు సామూహిక వ్రతం ఆచరించారు. ఈసందర్భంగా ఆలయంలోని ప్రధాన ఆది దేవతలైన లక్ష్మీ సహిత చింతల వెంకటరమణస్వామికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న మహిళలకు ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు బాణా నాగేశ్వర్‌రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

నెట్టికంటుడికి వెండి తట్ట బహూకరణ



వెండి ప్లేట్‌ను బహూకరిస్తున్న దాతలు

గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానానికి శనివారం అదే గ్రామానికి చెందిన కరణం అనిల్‌కుమార్, హరిత దంపతులు 1.5 కిలోల వెండి తట్ట, వెండి చెంబును బహూకరించారు. ఈసందర్భంగా దాతల కుటుంబ సభ్యుల పేరున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు దాతలకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

అనంత రచయితలతో కొత్త కథాన్వేషణ

అనంతపురం కల్చరల్: సరికొత్త కథాన్వేషణ కోసం పలు ప్రాంతాలకు వెళ్తున్న బలగం సినిమా యూనిట్ సభ్యులు శనివారం జిల్లాలోని ప్రసిద్ధ రచయితలను కలుకుసుకొని వారితో చర్చించారు. తెలంగాణాకు చెందిన సుప్రసిద్ధ రచయిత పెద్దింటి అశోక్‌కుమార్, బలగం కోడైరెక్టర్ నాగరాజు, సినీ నటుడు, బలగం డైరెక్టర్ వేణు నగరానికొచ్చి ప్రముఖ రచయితలు డాక్టర్ శాంతినారాయణ, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, బండి నారాయణస్వామి తదితరుల ఇళ్లకు వెళ్లి వారితో అనుభవాలను పంచుకున్నారు. డాక్టర్ శాంతినారాయణ రాసిన బతుకు బండి, ముడి, సీమ అస్థిత్వం పుస్తకాలను వారు అందుకున్నారు.

11న తక్కళ్లపల్లి, శనగలగూడూరులో జగనన్న సురక్ష

పుట్లూరు: మండలంలోని తక్కళ్లపల్లి, శనగలగూడూరు గ్రామాల్లో ఈ నెల 11న జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ యోగానందరెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల్లో సచివాలయాల్లో ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేస్తామన్నారు.

ఆనందంలో అన్నదాతలు

యల్లనూరు: భూమిని నమ్ముకున్న అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. శనివారం కళ్యాణదుర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పంటల బీమాను బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో జమచేశారు. మండల వ్యాప్తంగా 9,800 మంది రైతులకు రూ.12.19 కోట్లు పంటల బీమా బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యిందని ఏఓ రామకృష్ణుడు తెలిపారు. ప్రతి రైతుకు ప్రభుత్వం పంటల బీమా అందించామన్నాన్నారు. ఈ- క్రాప్ బుకింగ్ ఆధారంగానే పంటల బీమాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు.

యువకుడికి గాయాలు

గుత్తి రూరల్: మండలంలోని బాచుపల్లి గ్రామ శివారులో శనివారం బైక్‌పై నుంచి పడి ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. బాచుపల్లి గ్రామానికి చెందిన గణేష్ పని నిమిత్తం గ్రామ శివారులోని బాట సుంకలమ్మ ఆలయం వద్దకు వెళ్లాడు. అక్కడ పని ముగించుకొని తిరిగి వెళ్తుండగా గ్రామ శివారులో మలుపు వద్ద బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన గణేష్‌ను వెంటనే గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.